

కురవి: జమ్మిచెట్టు వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు



నెల్లికుదురు : రావణవధలో పేలుతున్న పటాకులు



నెల్లికుదురులో..

# ఘనంగా విజయ దశమి వేడుకలు

- రావణుడి ప్రతిమల దహనం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- సందడిగా మారిన గ్రామాలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : తెలంగాణలో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. చెడుపై మంచి సాధించిన విజయంగా విజయ దశమి జరుపుకుంటారు. ఉద్యోగం, జీవనోపాధి పలు కారణాలతో ఇతర ప్రాంతాల్లో ఉంటున్నవారు సొంత ఊళ్లకు చేరుకోవడంతో ఊర్లన్నీ సందడిగా మారాయి. దసరా పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి డప్పు చప్పుళ్లతో జమ్మి చెట్టు వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. జమ్మి ఆకు ఒకరికి ఒకరు ఇచ్చుకొని అలయ్ బలయ్ తీసుకున్నారు. బంధువులతో ప్రతి ఇల్లు సందడిగా మారింది. పిండి వంటలు, యాటలతో విందు భోజనం ఆరగించారు. మాంసాహార షాపులు కిటకిటలాడాయి. ఊరూరా రావణుడి ప్రతిమలను దహనం చేశారు. గ్రామస్తులంతా ఒకచోటికి చేరుకొని రావణ వధను తిలకించారు. ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకున్నారు. కేసముద్రంలో రావణాసుర వధ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



కేసముద్రంలో దహనం అవుతున్న రావణాసుర ప్రతిమ



పెద్దవంగర : వడ్డేకొత్తపల్లిలో దసరా వేడుకలకు హాజరైన సుధాకర్‌రావు



మహబూబాబాద్ రూరల్ : విజయ దశమి వేడుకల్లో పాల్గొన్న పట్టణవాసులు



కేసముద్రం : దసరా వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 24 : పట్టణ కేంద్రంలోని మూడుకోట్ల సెంటర్‌లో భవానీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కనకదుర్గ అమ్మవారి మండపం వద్ద మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి చీరను పులి శ్రీహర్ష గౌడ్ రూ.75 వేలకు కైవసం చేసుకున్నారు.

### చండీయాగం నిర్వహించిన భక్తులు

గూడూరు : దుర్గామాత మంగళవారం అమ్మవారు రాజ రాజేశ్వరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు, దుర్గామాత స్వాములు చండీ యాగం చేశారు. కార్యక్రమంలో స్వాములు హరీశ్, కవన, రాము, సురేశ్, వీరన్న, మంజుల, శ్రీధర్, ధనలక్ష్మి- వెంకన్న, రాధికా భాస్కర్, ధరణీ సతీష్, రమాకుమార్, సుగుణా సురేశ్, ఉపేంద్రా చంద్రమౌళి పాల్గొన్నారు.

### కన్నుల పండువగా శోభాయాత్ర

కేసముద్రం : మండలంలోని కేసముద్రం స్టేషన్, కల్వాల, ఇంటికన్నె, అర్పనపల్లి, ఉప్పరపల్లి గ్రామాల్లో మంగళవారం దుర్గాదేవి శోభాయాత్రను కనుల పండువగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ యాత్రలో వాసవి మిత్ర మండలి అధ్యక్షుడు చిలంచర్ల సతీశ్, వోమ సంతోష్, శ్రీరాం చంద్రన్‌కుమార్, ఓలం ప్రభుకిరణ్, గార్లపాటి ప్రమోద్, మాలె రవి, లెంకలపల్లి సంతోష్, బోనగిరి శ్రీకాంత్, బోగోజ్ వేణు, సుగుణాసాగర్, బుచ్చిబాబు, శ్రీరాం కిరణ్ తదితరులు ఉన్నారు.

### నెల్లికుదురులో..

నెల్లికుదురు : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. మండల వ్యాప్తంగా దుర్గామాతను సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. అమ్మవారిని రోజుకొక అవతారంలో అలంకరించారు. పూజారి చంద్రప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



గూడూరు : చండీయాగంలో పాల్గొన్న భక్తులు



కేసముద్రం : శోభాయాత్ర నిర్వహిస్తున్న వాసవి మిత్ర మండలి సభ్యులు

## సౌండ్ సిస్టం అందజేత



సౌండ్ సిస్టంను బహూకరిస్తున్న రఘుపతి కుటుంబం

కురవి, అక్టోబర్ 24: మండల కేంద్రంలోని వీరభద్రస్వామి వారికి మండల కేంద్రానికి చెందిన శ్రీసాయి ఫర్టిలైజర్స్ యజమాని నూతక్కి రఘుపతి, నాగమణి, విద్య, వింధ్య రూ.70వేల విలువైన సౌండ్ సిస్టంను ఆలయానికి అందజేశారు. దాత కుటుంబ సభ్యులను ఆలయ అధికారులు సన్మానించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన దామెర సైదులు, శ్రీలత దంపతులు రూ. 22వేల విలువైన సౌండ్ బాక్స్‌ను ఆలయానికి అందించారు. కురవి మాజీ సర్పంచ్ తుకారాం నాయక్-లక్ష్మి దంపతులు ఆలయంలో అన్నదానానికి రూ.10,116 అందజేశారు.

## రైలు ఢీకొని ఒకరి మృతి

డోర్నకల్, అక్టోబర్ 24 : రైలు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం జరిగింది. జీఆర్పీ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాలు ప్రకారం...తాళ్లపూపల్లి -మహబూబాబాద్ రైల్వే స్టేషన్ మధ్యలో దిగువ లైన్ వద్ద షిరిడి ఎక్స్‌ప్రెక్ రైలు రాకను కటకం శ్రీనివాస్ గమనించకపోవడంతో ఢీ కొట్టింది. దీంతో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి జేబులో దొరికిన ఆధార్ కార్డు ఆధారంగా వివరాలు గుర్తించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### విద్యుత్‌షాక్‌తో ..

గూడూరు, అక్టోబర్ 24 : అనుమానాస్పద స్థితిలో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని దుబ్బగూడెంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై రాణాప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన రైతు అజ్మీరా రవి(35) తన వ్యవసాయ పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. అతడి మృతిపై అనుమానం ఉన్నట్లు మృతుడి తల్లి హచ్చాలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.